క్లుప్తంగా

రిటర్న్ టికెట్ బుక్ చేసుకుంటే రాయితీ

సత్తుపల్లిటౌన్: ఆర్టీసీ బస్సుల్లో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రిటర్న్ టిక్కెట్ కూడా రిజర్వేషన్ చేయించుకున్నట్లయితే చార్జీలో 10 శాతం రాయితీ కల్పించినట్టు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె మాట్లాడుతూ... సత్తుపల్లి–విజయవాడ రూట్‌లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలు టిక్కెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి లక్కీ డీప్ బాక్స్‌లో టికెట్లు వేస్తే లక్కీ డ్రాలో బహుమతులు అందిస్తామన్నారు.

గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఏఎల్ఎస్.శాస్త్రి తెలిపారు. హిస్టరీ, కంప్యూటర్ సైన్స్ బోధనకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 11న సాయంత్రం 4 గంటల్లోపు కళాశాలలో దరఖాస్తులు అందజేసి, 12న ఉదయం 10 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలైతే పీజీ సంబంధిత సబ్జెక్టులో 50 శాతం, ఇతర అభ్యర్థులు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, పీహెచ్‌డీ, ఎన్ఈటీ, ఎస్ఈటీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

అన్నదానానికి విరాళం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వేంసూరురోడ్‌లో గల శ్రీమెట్టాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించే శాశ్వత అన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన వందనపు సత్యనారాయణమూర్తి, పసుమర్తి రవితేజ, శ్రీజాలు మంగళవారం రూ.25 వేలు వితరణగా అందించారు. ఖమ్మంకు చెందిన నిడికొండ నర్సింహారావు, నాగమణి దంపతులు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కాంతారావు, అంకమరాజు, రవీందర్‌రెడ్డి, వెంకటరమణ, చెన్నయ్య, చిట్టియ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కల్లూరురూరల్: మండలంలోని కప్పలబంధం గ్రామానికి చెందిన మంచాల దుర్గా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన మై ఫ్రెండ్ గ్రూపు సభ్యులు ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు దుర్గ కుటుంబానికి రూ.10వేల నగదు అందజేశారు. సభ్యులు బీరవెల్లి మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వితరణ

చింతకాని: మండల పరిధిలోని రామకృష్ణాపురం, ప్రొద్దుటూరు గ్రామాలకు చెందిన దివ్యాంగ పిల్లలకు ఖమ్మం భవిత కేంద్రంలో మంగళవారం మూడు చక్రాల బండ్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా మిళిత విద్య జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రతీ బుధవారం ఉచితంగా ప్రత్యేకంగా ఫిజియోథెరపి సేవల్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం భవిత కేంద్రం ఐఈఆర్పీలు పిచ్చయ్య, రవికుమార్, చింతకాని ఐఈఆర్పీ కేఎస్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలి

బోనకల్: కేంద్ర ప్రభుత్వం దేశంలో 61 బొగ్గు గనులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు వేలంపాట నిర్వహిస్తుందని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎం.గిరి డిమాండ్ చేశాడు. మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఈ చర్యను ఆపాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

మధిరరూరల్: విద్యుదాఘాతంతో పాడిగేదె మృత్యువాత పడిన ఘటన మంగళవారం మండలంలోని మల్లవరంలో చోటుచేసుకుంది. రైతు మచ్చా వెంకటేశ్వరరావుకు చెందిన పాడిగేదె ఉదయం పొలంలో మేతకు వెళ్లింది. అప్పటికే అక్కడ విద్యుత్ తీగలు తెగి పడి ఉండడంతో వాటిని తాకిన గేదె షాక్‌కు గురై మృతి చెందింది. రూ.లక్ష విలువైన గేదె మృతి చెందిందని పరిహారం చెల్లించాలని రైతు కోరాడు.

అభివృద్ధి పనులకు రూ.1.33 కోట్ల నిధులు

కొణిజర్ల: కొణిజర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ రూ.1.33 కోట్ల డీఎంఎఫ్ నిధులకు ప్రతిపాదనలు పంపగా మంజూరయ్యాయని మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు తెలిపారు. కొణిజర్ల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం నుంచి చెరువు సమీపాన కాటమయ్య గుడి వరకు రోడ్డు వెడల్పు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.45 లక్షలు, తుమ్మలపల్లి పంచాయతీకి రూ.15లక్షలు, ఉప్పలచలక, పెద్దగోపతి, మల్లుపల్లి రామనర్సయ్య నగర్ పంచాయతీలకు రూ.10 లక్షలు చొప్పున, సాలెబంజరకు రూ.9.50లక్షలు, సింగరాయపాలెం, బోడియాతండాలకు రూ.8 లక్షలు, గుండ్రాతిమడుగు, అంజనాపురం, బస్వాపురం, తీగలబంజర పంచాయతీలకు రూ.5లక్షలు, గుబ్బగుర్తికి రూ.3 లక్షలు మంజూరయ్యాయని వెల్లడించారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా 'సీత్లా' వేడుకలు

భక్తి శ్రద్ధలతో సీత్లా భవాని అమ్మవారికి పూజలు

గిరిజనులు సీత్లా పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాలతో బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మేకపోతును బలిచ్చి దాని పేగుల పరిచి పశువులు, గేదెలు, జీవాలను దాటించారు. బంధుమిత్రులతో కలిసి ఆటపాటలతో సందడి చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


ఏన్కూరు: గార్లఒడ్డులో నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు


వైరా: పూజలు చేస్తున్న గిరిజనులు


తల్లాడ: మల్సూర్‌తండాలో..


కారేపల్లి: వెంకటసాయి నగర్‌లో..

మెరుగైన బోధనతో తీర్చిదిద్దాలి


మాట్లాడుతున్న జీసీడీఓ భూలక్ష్మి

ఎర్రుపాలెం: విద్యార్థినులను మెరుగైన బోధనతో తీర్చిదిద్దాలని జీసీడీఓ భూలక్ష్మి ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికలకు అందుతున్న వసతులను, సంక్షేమాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పూర్తిస్థాయిలో అందాయా అని సూపరింటెండెంట్ కె.సరితను వివరణ కోరారు. పాఠశాలలో జరుగుతున్న మరుగుదొడ్ల పనులు సకాలంలో పూర్తి చేయించాలని సూచించారు.

రాళ్లవాగు పరిశీలన


వాగును పరిశీలిస్తున్న అధికారులు

ఏన్కూరు: మండల పరిధిలోని నాచారం సమీపంలోని రాళ్లవాగును ఇరిగేషన్ అధికారులు మంగళవారం పరిశీలించారు. రాళ్లవాగుపై ప్రాజెక్టు నిర్మించాలని మండల ఎంపీపీ ఆరెం వరలక్ష్మీ ఫిర్యాదు చేయగా ఈమేరకు అధికారులు వాగును పరిశీలించారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్‌శాఖ ఈఈ బాబురావు, డీఈ కిషోర్, ఏఈలు నవీన్, వెన్నెల, ఎంపీపీ ఆరెం వరలక్ష్మీ, ఆరెం రామయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

మధిరరూరల్: మండలంలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ఊటుకూరు భాస్కరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులు, శిశువుల బరువులు తీసుకున్నారు.

మందిర వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీ ద్వారకాసాయి శాంతి మందిరం వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాగమయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు యువిఆర్ శాస్త్రీ, యు.చంద్రశేఖర్ శాస్త్రీ, యు.ప్రవీణ్‌కుమార్‌శాస్త్రీ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలగాలి

ముదిగొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణతో మెలగాలని ఎంఈఓ బీవీ రామాచారీ అన్నారు. మండలపరిధిలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అమ్మా ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు తోటమళ్ల అంజమ్మ, హెచ్ఎం సీహెచ్ వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెచ్చ్ఎంలు కంభంపాటి శాంతి, బంక గురవయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి..

సత్తుపల్లిరూరల్: పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉపాధిహామీ కూలీలకు మూడు నెలలుగా కూలి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెన్నారావు, అంజమ్మ, సుబ్బారావు, రంగారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీ సుజాత, రంజాన్‌బీ, లాల్ మహ్మద్ పాల్గొన్నారు.

గ్యాస్, జీరో బిల్లులకు ఎడిట్ ఆప్షన్ కల్పించాలి

కల్లూరు: ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులలో అర్హులైన వారందరికీ గ్యాస్ సబ్సిడీ, విద్యుత్‌లో జీరో బిల్లుకు ఎడిట్ ఆప్షన్ కల్పించాలని కోరుతూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మధిర: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తెలిపారు. మంగళవారం 1, 8వ వార్డుల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించగా పారిశుధ్య పనులను పరిశీలించి ఆమె మాట్లాడుతూ... ప్రతీ మంగళ, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నీరు నిల్వలేకుండా ఉంటే దోమల పెరుగుదలను అరికట్టవచ్చునన్నారు. కౌన్సిలర్ వైవి అప్పారావు, పగిడిపల్లి కాశీరావు, పాల్గొన్నారు.


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ లత

తక్షణమే హామీలు అమలు చేయాలి

వేంసూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు పర్స రాంబాబు అన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ కరుణశ్రీకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మట్టా ప్రసాద్, తిరుపతిరావు, చంద్రమోహన్‌రెడ్డి, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, చల్లా అప్పిరెడ్డి పాల్గొన్నారు.

తల్లాడ: రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు డిప్యూటీ తహసీల్దార్ వనజకు వినతి పత్రం అందజేశారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, తేజావత్ బాలాజీ నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడా నాగేశ్వర్‌రావు, గాదె కృష్ణారావు, రాయల రమేష్, గొల్లమందల నరేష్, సంగీతం సాయి చందు, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, ఎల్లంకి సుధాకర్ పాల్గొన్నారు.

పెనుబల్లి: రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీజేపీ మండలాధ్యక్షులు బొర్రా నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాసు పుస్తకాలపై తీసుకున్న రుణాలను మాఫీ చేస్తాననడం సరైంది కాదన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూధన్‌రావు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు మహేష్, నాగరాజు ఉన్నారు.

వైద్య శిబిరం

వైరారూరల్: మండలంలోని అష్టగుర్తి గ్రామంలో ఖమ్మంలోని యశోద ఆస్పతి వైద్యులు మంగళవారం ఉచిత మెగా వైద్యా శిబిరాన్ని నిర్వహించారు. వైరా ఏఎంసీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు.

కౌలు రైతులకూ రుణాలివ్వాలి

కొణిజర్ల: కౌలు రైతులకు కూడా బ్యాంకులు బేషరతుగా రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. మండలంలోని లాలాపురంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. కౌలు రైతులను కలుసుకుని వారి కుటుంబ పరిస్థితులు, వ్యవసాయ పెట్టుబడులు గురించి ఆరా తీశారు. కౌలు రైతులకు ఏ రాయితీ అభివృద్ధి పథకం అమలుకాకపోవడంతో వారు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. నాయకులు పాషా, వినయ్, గోపాల్, ప్రభాకర్, భూషణం ప్రసాద్, నరసయ్య ఉన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

వేంసూరు: మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పిల్లి భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని మర్లపాడులో మంగళవారం ఆటో కార్మికుల సమావేశం నిర్వహించారు. బొందల చిట్టిబాబు, నాగేశ్వరరావు, ఎం.శ్రీను, ఎస్‌డి రియాజ్, పూరేటి మల్లయ్య, వెంకటేశ్వరరావు, పిచ్చయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెనుబల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని లంకపల్లి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాజిరి శ్రీనివాసరావు, గాయం తిరుపతిరావు, మామిళ్ల వెంకటేశ్వర్లు, టి. హరి, ఎస్‌కె రజి, జి. వెంకటేశ్వరరావు, ఓరుగంటి నాగప్రసాద్, రమేష్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

● వారం నుంచి నిలిచిన నీటి సరఫరా

వైరారూరల్: మండలంలోని పాలగుడు గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పగలడంతో వారం రోజులుగా మండలంలోని పాలగుడు, వల్లాపురం గ్రామాలతో పాటు బోనకల్ మండలం సీతానగరం గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తాగు నీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలగుడు గ్రామ సమీపంలో మిషన్ భగీరథ పైపు లైను వాల్వు సంపులో పైపు లైను లీకై వారం అయినా సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే మరమ్మతు చేయాలని కోరుతున్నారు.


లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్

మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

● ఎమ్మెల్యే మట్టా రాగమయి


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ: ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడలో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్, నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్‌లో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ఎస్ఎస్‌పీ స్థలాన్ని ఎమ్మెల్యే సందర్శించి కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ... చెట్లను నరికితే మానవ జాతీ అనేక సమస్యల్లో పడతారన్నారు. జెడ్పీ సీఈఓ ఇంజం అప్పారావు మాట్లాడుతూ.. మొక్కలను విరివిగా నాటాలన్నారు. ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ కె.శ్రీదేవి, ఎస్సై బి.కొండల్‌రావు, ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి, నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్దన్‌రెడ్డి, అయిలూరి బాబు, కొమ్మినేని ప్రభాకర్‌రావు, కేవీ, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, దగ్గుల నాగిరెడ్డి, పైడిపల్లి రవి, దుండేటి వీరారెడ్డి, గుర్రం శ్రీకాంత్, దిరిశాల నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, రామప్పారావు, ఎర్రి నరసింహారావు, సీతారామిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

మధిరరూరల్: మండలంలోని మడుపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. హెచ్ఎం లింగంపల్లి అప్పారావు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలో లింగపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. హెచ్ఎం గంద్ర జయ, పంచాయతీ కార్యదర్శి పద్మ, సిబ్బంది లక్ష్మణ్, భాస్కర్, జయమ్మ, అశ్వని తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే


గ్రంథాలయంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు

వైరా: వైరాలోని శాఖా గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనాన్ని పరిశీలించి, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. సమస్యలు, కావాల్సిన పుస్తకాలపై ఆరాతీశారు. కౌన్సిలర్ మాదినేని సునీత, కాంగ్రెస్ జిల్లా, పట్టణాధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఏదునూరి సీతారాములు, అశోక్, బొళ్ల గంగారావు, కొప్పురావూరి శబరీనాథ్, పల్లపు కొండలు, రామారావు, శ్రీను, గోపి, వీరబాబు, రాజా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు..

కారేపల్లి: మండలకేంద్రంలోని జామే మసీద్, ఖబరస్తాన్, షాదీఖానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముస్లింలు, మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా గ్రామం నుంచి పోలంపల్లి మీదుగా సోలార్ ప్లాంట్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌కు వైరాలోని క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ.హనీఫ్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు మేదరి టోనీ వీరప్రతాప్, షాదీఖానా కమిటీ చైర్మన్ షేక్ షఫీ, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ మజీద్ పాషా, తాజుద్దీన్, షంషుద్దీన్, యాకూబ్ అలీ, తౌహీద్ మేదరి రాజా, తేజ్యానాయక్, తాటి పాపారావు, ధరావత్ సక్రునాయక్, గుగులోతు రాము, పాయం వెంకటేశ్వర్లు, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల ధర్నా

మధిర: న్యాయమైన తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు మధిర మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకులు శీలం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంఈవో వెంకటేశ్వర్లులకు వినతిపత్రాలు అందజేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, శ్రీనివాసరావు, తిరుపతిరావు, మామిళ్ల వెంకటేశ్వర్లు, నాగమణి, టి. ధనలక్ష్మి, లక్ష్మి, నీలమ్మ, రాణి, సుగుణ, రాధ, దుర్గమ్మ పాల్గొన్నారు.

నివాళి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో మృతి చెందిన జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు పెరుమాళ్ల శ్రీను మృతదేహాన్ని మంగళవారం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పంబి సాంబశివరావు, డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎస్‌జేకేఎం కళాశాల కరస్పాండెంట్ దండెం సత్యనారాయణరెడ్డి, పీఆర్టీయూ మండలాధ్యక్షులు బాలకృష్ణ ఉన్నారు.

ఎస్సై ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

వైరా: చట్టాలు అమలు చేసే పోలీస్ శాఖలోనే కుల వివక్ష వేధింపులు ఉండటంతోనే అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని, సీఎం తక్షణమే స్పందించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా అధ్యక్షుడు బాణోత్ బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం వైరాలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎస్ఐ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలను రద్దుచేయాలి

సత్తుపల్లిటౌన్: కొత్త న్యాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సత్తుపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో మేడా అజయ్‌కుమార్, జూపూడి కిరణ్‌రంజని, రామన్ చౌదరి, జన్నతున్నీసా పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తేళ్లూరి ఆడమ్స్, న్యాయవాదులు సంఘీభావం తెలిపారు.

ఉపాధ్యాయులకు సత్కారం


సత్తుపల్లి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ

సత్తుపల్లి: పట్టణంలోని గాంధీనగర్ పాఠశాలలో పదోన్నతి, బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎంఈఓ బి.రాములు మంగళవారం ఘనంగా సత్కరించారు. నోడల్ అధికారి నక్కా రాజేశ్వరరావు, హెచ్ఎం చక్రపాణి, కాంప్లెక్స్ హెచ్ఎం యాకూబ్, ఉపాధ్యాయులు, అమ్మా ఆదర్శకమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సరోజిని, పలువురు ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా వారిని సన్మానించారు. ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, మాజీ సర్పంచ్ మారెళ్ల మమత, ఉపాధ్యాయులు రామక్రిష్ణారెడ్డి, వీరమోహన్‌రావు, రాధాకృష్ణ, వెంకటరమణ, ఉషశ్రీ పాల్గొన్నారు.

మైన్ మేనేజర్‌కు వినతి

సత్తుపల్లిరూరల్: సింగరేణి యాజమాన్యం రెడ్‌కార్డ్, ఎల్లోకార్డ్ సర్క్యులర్ నిలుపుదల చేయాలని కిష్టారం మైన్ మేనేజర్ రామకృష్ణకు ఏఐటీయూసీ ఆధ్వర్యాన మంగళవారం వినతిపత్రం అందజేశారు. బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి భరణి, మైనింగ్ స్టాఫ్ ఇన్‌ఛార్జ్ జి.నాగేశ్వరరావు, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జ్ అల్లి శ్రీనివాస్, దేవదాస్, నవీన్, నర్సింహారాజు మోహన్, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

దర్గా ప్రారంభం

తల్లాడ: మండలకేంద్రంలో నిర్మించిన పీర్ల చావడి దర్గాని రాయల తిరుమలయ్య ప్రారంభించారు. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు పూజలో నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటుచేశారు. ముజావర్ షేక్ ఈసూబ్, ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెరుకు సాగుతో లాభాలు

వైరారూరల్: రైతులు చెరుకు సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని కాకతీయ ఫ్యాక్టరీ నిర్వాహకులు తెలిపారు. మండలంలోని ముసలిమడుగులో మంగళవారం రైతులకు చెరుకు సాగుపై అవగాహన కల్పించారు. సాగు చేసే రైతులకు కాకతీయ కంపెనీ తరఫున చెరుకు విత్తనాలు రెండు టన్నులు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులందరికీ గిట్టుబాటు ధరల ఇస్తామని వెల్లడించారు.

పోలంపల్లి డ్యాంను పరిశీలించిన అధికారులు

చింతకాని: ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా పోలంపల్లి గ్రామంలోని మున్నేరుపై నిర్మించిన డ్యాంను ఇరిగేషన్ జేఈ సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈ డ్యాం వద్ద ఉన్న నీటి నిల్వలతో వర్షాకాలంలో వచ్చే వరదలతో సుమారు వంద ఎకరాల్లోని పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని మండలంలోని చిన్న మండవ, సీతంపేట రైతులు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ మేరకు డ్యాంను ఇరిగేషన్ అధికారులు పరిశీలించి వరదలతో నష్టం జరుగుతున్న పంట పొలాలను పరిశీలించారు.

రైతులతో సమావేశం

ముదిగొండ: మండలపరిధిలోని పెద్దమండవ పంచాయతీ కార్యాలయంలో రైతులతో తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. పెద్దమండవ భూభాగంలోని ఎన్టీఆర్ జిల్లా పోలంపల్లి డ్యాం మట్టికట్టకు భారీ గండిపడడంతో ప్రతీ ఏటా మున్నేరు వరద ఉధృతికి రైతుల భూములు కోతకు గురవుతున్నాయని తమ సమస్యలను తహసీల్దార్‌కు వివరించారు. గ్రామంలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోరడంతో రెవెన్యూ సిబ్బంది వివరాలు సేకరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. నష్ట పరిహారం రావాల్సిన రైతులు వివరాలు వెంటనే తమకు పంపించాలన్నారు. సర్వేయర్ ఉమామహేష్, ఆర్ఐ ఉషారాణి, రైతులు పాల్గొన్నారు.


డ్యాంను పరిశీలిస్తున్న అధికారులు